## భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మినీ మేడారం జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి

స్నాన ఘట్టాలు పరిశీలించి అధికారులకు

తగు సూచనలు చేసిన మంత్రి సీతక్క

సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్న మంత్రి సీతక్క

5 లో




# సూర్య

దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

సోమవారం | 10 | ఫిబ్రవరి | 2025 | పేజీలు : 17








## నేత్రపర్వంగా మహా కుంభాభిషేకం...

# పులకించిన భక్త జనం

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/కాళేశ్వరం ఫిబ్రవరి 09మేజర్ న్యూస్: దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వర ముక్తీశ్వర దేవాలయ ప్రాంగణం శివ నామస్మరణతో మార్మోగిపోయింది గోదావరి ప్రాణ హిత సరస్వతి నదుల త్రివేణి సంగమం మహా కుంభా భిషేక మహోత్సవ మహా ఘట్టం ఆదివారం నేత్రపర్వంగా జరిగింది. 42 సంవత్సరాల అనంతరం మహా కుంభాభిషేక మహాక్రతువుకు కాళేశ్వర క్షేత్రం వేదికైంది. గంగా మిగతా 2లో..

శృంగేరి పీఠం తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి చేతుల మీదుగా క్రతువులు

వేద పండితుల మంత్రోచ్చారణ,శివనామస్మరణతో మార్మోగిన ముక్తీశ్వర ప్రాంగణం

ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,

కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర

కాళేశ్వరంలో ముగిసిన మహా కుంభాభిషేక ఉత్సవాలు



## తోడేస్తున్నారు

- ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు
- భారీ యంత్రాలతో ఇసుక తరలింపు
- ఈసీ లు లేకున్నా క్వారీ నిర్వహణ
- సొసైటీ పేరుతో పట్టా క్వారీలో తవ్వకాలు
- పట్ట పగలే జీరో దందా
- చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న టిఎస్ ఎండిసి అధికారులు

4 లో





## స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలి

- కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అనేక పథకాలను అమలు చేసినం
- ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన వెంటనే 6 గ్యారెంటీల అమలు
- రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

8 లో

## కోర్టు తీర్పును శిరసా వహిస్తా

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఢిల్లీ ఎన్నికలలో ఆప్ ఓటమికి ప్రధాన కారణం బిఆర్ఎస్ పార్టీయే

5 లో



## భగీరథ జలం... వృధా



3 లో

## నేత్రపర్వంగా మహా కుంభాభిషేకం...

# పులకించిన భక్త జనం



మొదటి పేజీ తరువాయి..

యమునా సరస్వతి సంఘమైన ప్రయాగరాజ్ లో మహాకుంభమేళ జరుగుతున్న తరుణంలోనే కాళేశ్వరలో త్రివేణి సంగమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆదివారం ఉదయం 10:42 సుముహూర్తాన మహా కుంభాభిషేక ఘట్టానికి రుత్వికులు శ్రీకారం చుట్టారు. 7 నుండి 9వ తేది వరకు మూడు రోజుల పాటు జరిగిన క్రతువులో 3వ రోజు కుంభాభిషేక మహోత్సవ ఘట్టంలో భాగంగా విశేష పూజలు చేశారు.శత చండీ పారాయణం, సహస్రఘట్టాభి షేకం తదితర ప్రత్యేక పూజలను నిర్వహిం చారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామివారికి సహస్ర ఘట్టాలతో విశేష అభిషేకాన్ని ఘనంగా జరిపారు. ఆదివారం ఉదయం 10 గంటల 42 నిమిషాలకు వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య శృంగేరి పీఠం తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతిచే కుంబాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహించగా



ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర దేవదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.













## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



జఫర్ గడ్, ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి 1997-98 బ్యాచ్ కి చెందిన మిత్రుడు మొగిలిపాక మల్లేశం ప్రమాదవశాత్తు మరణించడంతో వారి కుటుంబానికి తోటి మిత్రులు అండగా ఉండాలని భావించి మా బ్యాచ్ తరుపున 31000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుల్ల రాజు బైరి రవి రొడ్డ రాజు, మదన్ కుమార్, సంపత్, సతీష్ భాస్కర్ లు పాల్గొన్నారు

## నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్ సూర్య: నేడు (సోమవారం) వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఎన్నిక, పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.



## హెడ్ కానిస్టేబుల్ ను సత్కరించిన వరంగల్ ఏసిపి నందిరాం నాయక్

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి9 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ పోచమ్మ మైదానం సమీపంలోని శివ సాయి మందిరం పూజారి హత్య 2018 అక్టోబర్ 26న జరిగిన కేసుకు సంబంధించిన సాక్షులను, సాక్షాలను సమయస్ఫూర్తితో న్యాయస్థానంలో ప్రవేశపెట్టి అత్యంత కీలకమైన పాత్ర పోషించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఆదివారం వరంగల్ ఏసిపి నందిరాం నాయక్ శాలువాతో సత్కరించి అభినందించారు.సామాన్య ప్రజలకి పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించే విధంగా ఈ కేసు దర్యాప్తు జరిగిందని అన్నారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుకు కావాల్సిన సాక్ష్యాలను కృషి,పట్టుదలతో సమయస్ఫూర్తి గా మెదులుతు సహకారం అందించారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ఏసీపి నందిరాం అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మట్టేవాడ సిఐ గోపి,మిల్స్ కాలనీ సీఐ వెంకటరత్నం ఎస్సైలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కోటగుళ్లలో సండే సందడి

**వివిధ జిల్లాల నుండి తరలివచ్చిన విద్యార్థులు**

**ఉదయం నుండి సాయంత్రం వరకు కొనసాగిన పర్యాటకుల తాకిడి**



గణపురం, ఫిబ్రవరి 09 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో ఆదివారం వివిధ జిల్లాల నుండి పాఠశాల విద్యార్థులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణంలో సందడి నెలకొంది. సెలవు దినం కావడంతో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు బస్సులు వ్యాన్ల లో కోటగుళ్ళకు తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఆలయ చరిత్రను శిల్పసంపద విశిష్టతను తమ విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా మంగపేట ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటు ఎంఈఓ పి.మేనక ఉపాధ్యాయ బృందం వారి విద్యార్థులతో కలిసి కోట గుళ్ళ నుసందర్శించారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటి పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని సెయింట్ థామస్ హై స్కూలులో 2002 -2003 లో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం చిల్పూర్ మండల రాజవరం గ్రామ పరిధిలోని తన్మయి రిసార్ట్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వారు వారి చిన్న నాటి మిత్రులను కలుసుకొని ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుని వారి చిన్న నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పదవ తరగతి పూర్తి అయిన తరువాత విడిపోయి తిరిగి 12 సంవత్సరాలకు కలుసుకోవడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు సంధ్య, పద్మ,కుర్షిదా,సతీష్ లకు పాదాభివందనం చేసి వారిని శాలువలతో సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వేముల రవికృష్ణ,ఆకుల శ్రీధర్,శవెల్లి రాజు,గట్టు రామ కృష్ణ,రాపర్తి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ జలం... వృథా

**గ్రామాల్లో ప్రజలు తాగు నీటికి తండ్లాట**

**లీకేజీల పై అధికారుల పర్యవేక్షణ కరువు**

మల్హార్, ఫిబ్రవరి 09 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని మల్లారం -కొయ్యూరు ప్రదాన రహదారిని ఆనుకుని ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్- మల్లారం స్మశాన వాటికకు సమీపంలో ఆదివారం ఆకస్మికంగా భగీరథ పైపు పగిలి పోవడంతో ఒక్కసారిగా నీరు ఎగిసి పడి భారీగా లీకేజీ ఏర్పడింది. దీంతో ప్రదాన రహదారి పై ప్రయాణం చేస్తున్న పలువురు ద్విచక్ర వాహన దారులు తమ చరవాణి ద్వారా ఫోటోలు తీసి భగిరథ అధికారులకు సమాచారం అందించారు. ఇదే ప్రాంతంలో తరుచు లీకేజీ అవుతోందని అధికారులు పై పైన మరమ్మతులు చేపట్టడంతో కొన్నాళ్లకే మళ్లీ లీకేజీ ఏర్పడుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదే కాకుండా ఇంకా ఆనేక చోట్ల లీకేజీలు ఉండడం మూలంగా భగీరథ నీరు వృథాగా పోతోందని దీంతో తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల తదితర గ్రామాల్లో అసలు మిషన్ భగీరథ నీరే సరఫరా కావడం లేదని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. మిషన్



భగీరథ వాటర్ సరఫరా కావడం లేదని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి

## కార్యకర్త పాడే మోసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్),ఫిబ్రవరి09,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మారేపల్లి లలితాదేవిభర్త కాంగ్రెస్ కార్యకర్త మారేపల్లి శ్యాంకుమార్ రెడ్డి అనారోగ్య కారణాలతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం ఆ గ్రామానికి చేరుకొని శ్యామ్ కుమార్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొని వారి పాడెను మోసి సాను భూతి తెలిపారు. మంచి కార్యకర్తను కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి పార్టీ అండగా నిలబడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, రాష్ట్ర రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెలిదే వెంకన్న,మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్ కుమార్,మాజీ ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలలరాజు,మాజీ సర్పంచులు మారపల్లి తిరుమల కృష్ణారెడ్డి, లింగారెడ్డి,మహేందర్ రెడ్డి,బత్తుల సూర్యానారాయణ, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు, జిల్లా నాయకులు పోలేపెల్లి రంజిత్ రెడ్డి,ఈర్ల కనకరాజు,భైరగొని కోటేశ్వర్,ఈర్ల సుభాష్,ఎడ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ కరాటే పోటీలలో స్టేషన్ ఘనపూర్ విద్యార్థుల హవా




స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి09,మేజర్ న్యూస్(సూర్య): న్యూ డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఆదివారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో స్టేషన్ ఘనపూర్, తాటికొండ, చాగల్ గరల్స్ హై స్కూల్ బాలికలు కటాస్ విభాగంలో అత్యుత్తమంగా ప్రతిభ ప్రదర్శించారు.ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు.ఈ కరాటే పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న థాయిలాండ్ కు చెందిన గ్రాండ్ మాస్టర్ ప్రేమ్ చందర్ సింగ్ చేతులమీదుగా విద్యార్థులు బహుమతిని అందుకున్నారు.వీరితోపాటు ముఖ్య అతిథిగా సినీ హీరో భానుచందర్ పాల్గొన్నారు. ఈ కరాటే పోటీలలో విద్యార్థులు అండర్ 14 గ్రూప్ అండర్ 12 బిలో గ్రూప్ అ , గ్రూప్ ఆ అలాగే అండర్ 10 గ్రూప్ లో బహుమతులు అందుకున్నారని పెసరు సారయ్య, వంగ శ్రీనివాస్, రజాక్ ,జావిద్ తెలిపారు. అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి గ్రామంలోని లయోల హై స్కూలులో 6 వ తరగతి చదువుతున్న పామునూరు గ్రామానికి చెందిన వంగ సహన్ గోల్ మెడల్ గెలుచుకున్నాడు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం సహన్ ను అభినందించారు.

# తోడేస్తున్నారు...

మంగపేట, ఫిబ్రవరి 9, సూర్య (మేజర్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలంలోని ఇసుక క్వారీల నిర్వహణ ఇష్టానుసారంగా మారింది. రేజింగ్ కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారంగా నిబంధనలు అతిక్రమించి క్వారీల నుంచి ఇసుకను తరలిస్తున్నారని ప్రజలు బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా మండలంలోని రమనక్కపేటలో గల కొమురం భీమ్ సొసైటీ పేరుతో అదే గ్రామానికి చెందిన పట్టా క్వారీలో తవ్వకాలు జరుపుతూ ఇసుకను తరలిస్తుండటంతో ఓ గిరిజన సంఘంకి చెందిన రాష్ట్ర అధ్యక్షుడు పట్టుకున్నట్టు పలు పత్రిక ప్రకటనల్లో సైతం ప్రచురితం అయింది. అయినప్పటికీ తీరు మారకుండా యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు సాగిస్తున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు.

-ఈసిలు అయిపోయిన ఆగని తవ్వకాలు

రమణక్కపేటలోని కొమరం భీమ్ ఎస్టి ఇసుక క్వారీ పేరుతో గత సంవత్సరం మార్చి నెలలో ఈసీ, సి ఎఫ్ ఓ, సి ఎఫ్ అయిపోయినప్పటికీ అధికారుల అండదండలతో రమణక్కపేట ట్రైబల్ సొసైటీ పేరు మీద రేజింగ్ కాంట్రాక్టర్లు అధికారుల్ని గుప్పిట్లో పెట్టుకొని గత సంవత్సరం వర్షాకాలం ముందు సొసైటీ పేరు మీద 20 వేల క్యూబిక్ మీటర్ల ఇసుకని గోదావరి ఒడ్డుకు తొలినప్పటికి, ఇసుకను ఈ సంవత్సరం జనవరి నెలలో ఆన్లైన్ పెట్టినా, డంపింగ్ చేసిన ఇసుకని స్టాక్ పాయింట్ నుండి లోడింగ్ చేయాల్సింది పోయి వారి ఇష్టారాజ్యంగా వాడగూడెం రమణక్కపేట గ్రామాల మధ్య పట్టా రైతులకు పర్మిషన్ వచ్చినటువంటి క్వారీలో నుంచి యథేచ్ఛగా తరలిస్తున్నారు. రోజుకు సుమారుగా 60 నుండి 70 లారీల వరకు సొసైటీ పేరు మీద లోడింగ్ జరుగుతున్నప్పటికీ జిల్లా యంత్రాంగం టీజీఎండిసి మైనింగ్ అధికారులు పట్టించుకోక





పోవడంతో కాంట్రాక్టర్లకు మూడు పూలు ఆరు కాయలు అన్న చందాగా మారింది. పట్టా భూములలో ఐదు అడుగులు గవర్నమెంట్ పర్మిషన్ ఇచ్చినప్పటికీ, నిబంధనలు తుంగలో తొక్కి వారి ఇష్టారాజ్యంగా 15 నుండి 20 అడుగుల లోతుతో ఇసుకని తీస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

-క్వారీ ఒకదగ్గర నిర్వహణ మరో దగ్గర

వాడగూడెం ఇసుక క్వారీ పేరుతో రమనక్క పేట రెవెన్యూ పరిధిలోని పట్టా క్వారీలో నిర్వహణ జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. రమనక్క పేట సొసైటీకి ఆన్ లైన్ పెట్టించుకొని పట్టా క్వారీలోని ఇసుకను ప్రతి రోజు దొంగచాటుగా పంపిస్తున్నన్నారని. క్వారీల నిర్వహణ మీద టిఎస్ ఎండిసి అధికారుల పర్యవేక్షణ లేకపోవటంతో దందాకు అడ్డేలేకుండా పోయిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

-జోరుగా జీరో దందా

ఇసుక క్వారీలో పట్ట పగలే జీరో దందాకు తెరలేపారని, ఆన్ లైన్ నిర్వహణ లేకపోవడంతో ఈ దందా చేస్తూ రేజింగ్ కాంట్రాక్టర్లు కాసులు కొల్లగొడుతున్నారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల మరియు పలువురు రాజకీయ పెద్దల అండతో జీరో దందా చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

చర్యలు తీసుకోవాలి

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ఇసుక క్వారీలపై చర్యలు తీసుకోవాలని పలు గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. క్వారీలలో జీరో దందాను నిర్మూలించేందుకు జిల్లా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ పి .ప్రావిణ్య




హనుమకొండ, ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్ సూర్య: నేడు(సోమవారం) హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఎన్నిక, పరిపాలన పరమైన కారణాల దృష్ట్యా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి . ప్రావిణ్య నేడొక ప్రక టనలో తెలిపారు. ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

## ప్రజావాణి కార్యక్రమం వాయిదా

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో అలాగే మండల తహసీల్దార్ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శాసన మండలి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉండడం దీనితో పాటు రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సంబంధిత అధికారులకు ఎన్నికల విధుల నిర్వహణ పైన ముందస్తు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు .జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు . ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా నిర్వహిస్తామన్నారు.

# కోటగుళ్ల శివరాత్రి మహోత్సవాలకు అంకురార్పణ

### ఆలయ పోషకులకు కళ్యాణ పత్రిక అందజేత

గణపురం రూరల్ ఫిబ్రవరి 09 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో నిర్వహించే శివరాత్రి మహోత్సవాలకు ఆదివారం అంకురార్పణ జరిగింది. గత 13 సంవత్సరాలుగా ఆలయ పోషకులుగా శివరాత్రి మహోత్సవాలను నిర్వహిస్తున్న పరకాల వాస్తవ్యులు లలిత నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ రాజేశ్వర ప్రసాద్ లలితా దేవి, భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులకు ఆదివారం ఆలయ అర్చకులు బూరుగుపల్లి మఠం గంగాధర్, జూలపల్లి మఠం నాగరాజు ఆవునూరి మఠం శివ కుమార్ లు, కోటగుళ్ళు ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ పత్రికను అందజేశారు. ప్రతి సంవత్సరం శివరాత్రి మహోత్సవాలకు ముందు కళ్యాణ పత్రికను డాక్టర్ దంపతులకు అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.









## భక్తులకు ఇబ్బందులు లేకుండా

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ములుగు, సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల మినీ జాతరకు హాజరయ్యే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క సూచించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతలను ఆదివారం రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క దర్శించుకున్నారు. మినీ మేడారం జాతర సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని, భక్తులకు ఇబ్బందులు లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ముందుగా జంపన్న వాగు స్నాన ఘట్టాలు సీతక్క పరిశీలించారు. అనంతరం మేడారం సమ్మక్క సారలమ్మ పూజరులతో సమావేశమయ్యారు. అనంతరం సీతక్క మాట్లాడుతూ ఈ నెల 12 నుండి నాలుగు రోజుల పాటు జరిగే మినీ మేడారం జాతరకు 10 నుండి 20 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, నాలుగు రోజులపాటు జరిగే జాతర సందర్భంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా వైద్య సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని, వైద్య శాఖ సిబ్బంది అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, అత్యవసర సమయాలలో ఇబ్బందులకు గురయ్యే వారిని జిల్లా కేంద్రానికి తరలించడానికి వాహనాలు సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గద్దెల ప్రాంతంలో క్యూలైన్ల వద్ద తొక్కిసలాట జరగకుండా చోరీ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జంపన్న వాగు, గద్దెల ప్రాంతం, మేడారం పరిసర ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్మికులచే నిరంతరం శుభ్రం చేయాలని, భారీ సంఖ్యలో వాహనాలు వచ్చిన పక్షంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని, నిరంతరం పోలీస్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా



ఉండాలని మంత్రి సీతక్క అన్నారు. ప్రస్తుతం ఎండలు మండిపోతున్న సందర్భంగా గద్దెల ప్రాంతంలో భక్తులకు ఇబ్బందులు కలగకుండా చలువ పందిర్లను ఏర్పాట్లు చేశామని, దాదాపు 5 కోట్ల 30 లక్షల రూపాయలతో వివిధ పనులను పూర్తి చేయడం జరిగిందని వివరించారు. జాతరను పురస్కరించుకొని పలుచోట్ల ప్రత్యేకంగా మరుగుదొడ్లను ఏర్పాటు చేశామని, త్రాగునీటి కొరత ఏర్పడకుండా నిరంతరం నీటిని సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే జాతరను పురస్కరించుకొని ఆర్టీసీ అధికారులు హనుమకొండ జిల్లా కేంద్రం నుండి నిరంతరం బస్సులను మేడారం నడిపించనున్నారని, జాతరకు వచ్చే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వర్తిస్తుందని తెలిపారు. అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చే భక్తులు తమ మొక్కులను చెల్లించుకొని తిరుగు ప్రయాణం కావాలని మంత్రి సూచించారు.





# కోర్టు తీర్పును శిరసా వహిస్తా

హనుమకొండ, ఫిబ్రవరి 09 ,మేజర్ న్యూస్ సూర్య: పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం హను మకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని, పార్టీ ఫిరా యింపులను ప్రోత్సహించి, ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లంఘించి 10ఏళ్లలో 36మంది ఎమ్మెల్యేలకు చేర్చుకు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవస్థను భ్రష్టు పట్టించిందే బిఆర్ఎస్ పార్టీ అని, వాళ్ళు చేస్తే సం సారం.... వేరే వాళ్ళు చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నిం చారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ సుప్రీం కోర్టులో ఉందని, ఎవరైనా కోర్టు తీర్పుకు లోబడి ఉండాల్సిందేనని అన్నారు. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.



**షెడ్యూల్ కూలాల రిజర్వేషన్ 15శాతం నుండి 18శాతనికి పెంచాలి......**

2011 జనాభా లెక్కల ప్రకారం షెడ్యూల్ కులాల జనాభా 15శాతం ఉందని కానీ ఇప్పుడు ఝ 18శాతనికి పెరిగిందని తెలిపారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంలో కాలయాపన జరగకుండా తక్షణమే షెడ్యూల్ కులాలకు ఏ. బీ. సి వర్గీకరణ ఆధారంగా అమలు చేయాలని కోరారు. దేశంలో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాని సమయంలో తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వచ్చి షెడ్యూల్ కూలాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంతో పాటు షెడ్యూల్ కులాలను ఏ. బీ. సి కేటగిరీలుగా రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఢిల్లీ ఎన్నికలలో ఆప్ ఓటమికి ప్రధాన కారణం బిఆర్ఎస్సే**

దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో ఆప్ ఓడిపోయింది అంటే కేటీఆర్ కు ఎందుకు సంతోషం కలుగుతుందో అర్థం కావడం లేదని అన్నారు. బిఆర్ఎస్ తో స్నేహం చేయడం వల్లే ఆప్ ఓడిపోయిందని తెలిపారు. ఆప్ ఓటమికి ప్రధాన కారణం బిఆర్ఎస్సే నని స్పష్టం చేశారు. ఆప్ కాంగ్రెస్ తో కలిసి పోటీ చేస్తే ఫలితాలు మరోలా ఉండేవని పేర్కొన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ,ఫిబ్రవరి 9,మేజర్ న్యూస్ (సూర్య ): సోమవారం జరిగే ప్రజావాణి కార్య క్రమాన్ని నేడు రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, నేపథ్యం లో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజల సౌకర్యార్థం వారికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు.కావున ప్రజలు గమనించి ప్రజా వాణి దరఖాస్తులతో ఈసోమవారం కార్యాలయంకురావద్దని సూచించారు.

## తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం మండల అధ్యక్షులుగా జల్లారపు ప్రసాద్



మల్హార్, ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం (టిఆర్పీఎస్) మల్హార్ రావు మండల అధ్యక్షులుగా మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన జల్లారపు ప్రసాద్ ను నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో టిఆర్పీ ఎ స్ అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ కు జిల్లా, రాష్ట్ర కార్యవర్గ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పద్మశాలిల ఐక్యతకు,సంఘ పటిష్టతకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్, రాష్ట్ర నాయకులు ముడితనపెల్లి ప్రభాకర్, కొలిపాక ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కుసుమ శ్యాం ప్రసాద్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతం అనీల్ కుమార్ పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రురాలికి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత



గణపురం రూరల్ జనవరి 09 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రానికి చెందిన చిన్ననాటి స్నేహితురాలు బండి శ్రీలతకు ఆమెతో కలిసి చదువుకున్న 1994–95 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు రూ.5 వేలను ఆదివారం అందజేశారు ఆమెకు అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పుప్పాల దీపక్ పటేల్ గిట్ల తిరుపతి లింగంపల్లి చందర్ రావు దేవి శెట్టి రామకోటయ్య బూర రాజగోపాల్ గౌడ్ కరుణాకర్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



పర్వతగిరి (ఫిబ్రవరి 9) సూర్య న్యూస్: పర్వతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ బీసీల సమావేశానికి కూడా దొరవారే నాయకత్వం వహించాలా.. బీసీల అంశంపై మాట్లాడడానికి నిర్ణయాలు తీసుకోవడానికి టిఆర్ఎస్ బీసీ నేతలు ఎవరు లేరా అని ప్రశ్నించారు.ప్రభుత్వం ఏర్పడ్డ 14 నెలలోనే బీసీ డిక్లరేషన్ ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట కట్టుబడి మాట నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వ అధికారులు అది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని శ్రీనివాస్ నాయక్ అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు గాని ఎస్ సి లకు గాని చట్టసభల్లో ముందుండే విధంగా మా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. క్యాబినెట్లో అసెంబ్లీలో ఆమోదం తెలిపిన వెంటనే రాహుల్ గాంధీ సోనియా గాంధీ కి కృతజ్ఞత సభగా సూర్యాపేటలో మరో సభ మెదక్ నందు పెట్టాలని నిర్ణయించిన మా నాయకుడు రేవంత్ రెడ్డి కి స్థానిక శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు కి ఈ ప్రాంతానికి చెందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు రుణపడి ఉంటామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు రామచందర్ బూత్ కన్వీనర్ వంగా సాయి మరో భూత్ కన్వీనర్ బొట్ల కనకరాజు బొట్ల వెంకన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ నాయకుల పై చేసిన ఆరోపణలు వాస్తవాలే

### మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి

మల్హార్, ఫిబ్రవరి 09 మేజర్ న్యూస్ సూర్య : ఆధారాలు లేని ఆరోపణలు చేసే సంస్కృతి కాంగ్రెస్ పార్టీ నాయకులది కాదని బిఆర్ఎస్ పార్టీ నాయకులపై తమ నాయకులు చేసిన అవినీతి ఆరోపణలన్ని వాస్తవాలే అని మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ మా నాయకులు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దగ్గర కొత్తగా మెప్పు పొందాల్సిన అవసరం లేదని మీకు రాజకీయం అంటే ఏంటో తెలియక ముందే మంత్రి శ్రీధర్ బాబు మెప్పు పొంది శభాష్ అనిపించుకున్న వాళ్లమని తెలిపారు. తాడిచర్ల– భూపాలపల్లి రోడ్డు పై తమ నాయకునికి అవగాహన లేదన్న బిఆర్ఎస్ నాయకుల మాటలకు బదులుగా తమ నాయకుడు ఇంటర్మీడియట్ ఫేయిల్ అయ్యి రాజకీయాల్లోకి రాలేదని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల కోసం తప్పకుండా తాడిచర్ల భూపాలపల్లి రోడ్డు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కట్టుబడి ఉన్నారని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ఒకలా



లేనప్పుడు మరోలా మాట్లాడడం సిగ్గుచేటని విమర్శించారు. రెండు మూడు బ్రిడ్జిలు కడితే మండలం అభివృద్ధి జరిగినట్టా అని ప్రశ్నించారు. బ్రిడ్జిలు కట్టినోళ్ళు భూపాలపల్లికి రోడ్డు వేయడం ఎందుకు మరిచారో చెప్పాలన్నారు. ప్రజలు మా నాయకున్ని, కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేశారని ప్రజలకు జ వాబు దారిగా ఉంటామని అంతే కానీ మీ బిఆర్ఎస్ నాయకులకు కాదని విమర్శించారు.

# కడియం ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

### ఇచ్చిన హామీని నెరవేర్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### మూడు క్వింటాల్ల బియ్యం అందజేసిన బెలిదె వెంకన్న

స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి09,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం ఇప్పగూడెం గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి ఒకే కుటుంబానికి చెందిన మూడు ఇండ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి.ఈ ప్రమాదంలో తోడెంగల మల్లయ్య, తోడెంగల కృష్ణ మూర్తి, తోడెంగల ఐలయ్య ఇండ్లు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి.ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం బాధిత కుటుంబాలను పరమార్శించి వారితో మాట్లాడి ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి కడియం ఫౌండేషన్ ద్వారా 75 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తానానికి,తన కోటలో మూడు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.అందులో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం ఎమ్మెల్యే అందించిన ఆర్థిక సాయాన్నిమండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు రాజుతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు 75 వేలు బాధిత కుటుంబాలకు గ్రామంలోని ముదిరాజ్ కమిటీ హాలులో ఆదివారం అందజేశారు.బాధితుల పరిస్థితిని చూసిన రైస్ మిల్లర్స్ అసోసిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న నేను సైతం అంటూ బాధిత కుటుంబాలకు మూడు క్వింటాల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో



రైస్ మిల్లర్స్ అసోసిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న,మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు గొడుగు రాజు, జిల్లా నాయకులు నెలమంచ అజయ్ రెడ్డి,తోట వెంకన్న, పల్లె రవీందర్,దైద ఇలిషన్,మందపురం ఎల్లగౌడ్,యాకుబ్ వలి, మంద రాజు,లింగనబోయిన శ్రీనివాస్,కత్తుల మల్లయ్య, గొడిశాల యాదగిరి,కృష్ణమూర్తి, సీపీఎం నాయకులు గట్ల మల్లారెడ్డి,కోడెపాక యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం



### జిల్లా కాంగ్రెస్ నాయకులు: రడం భరత్

### కొమ్మాలలో ఘనంగా శ్రీ సద్గురు సేవాలాల్ 286వ జయంతి వేడుకలు

గీసుగొండ ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ (సూర్య): లంబాడీల ఆరాధ్య దేవుడు శ్రీ సద్గురు సేవాలాల్ మహా రాజ్ 286వ జయంతి ఉత్సవాలను ఆర్సీసీ ఫౌండర్ రేవంత్ రాథోడ్ ఆద్వర్యంలో ఆదివారం కొమ్మాల గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సేవాలాల్ చిత్రపటాన్ని డ్రోన్ ద్వారా ఆవిష్కరించి మచ్చాపూర్ నుండి కొమ్మాల వరకు మహా ర్యాలీ నిర్వహించారు.అనంతరం బోగ్ బండార్ ,మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు రడం భరత్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ లంబాడీల సంస్కృతి, సంప్రదాయాలు,కట్టుబాట్లను గౌరవించాలని కోరారు.బంజారాల అభివృద్ధికి సేవా లాల్ ఎంతో కృషి చేశారని,హిందూ ధర్మం గొప్పతనాన్ని బంజారాలకు తెలియజేసి సంస్కరణలకు శ్రీకారం చుట్టిన గొప్ప వ్యక్తి సేవలాల్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగోని రాజ్ కుమార్,అజ్మీర రాజు,వాగ్య ,కిషన్ మహారాజులు, ఉత్సాహ కమిటీ చైర్మన్ బానోత్ రాఘవేంద్ర , ఆర్ సి సి ఫౌండర్ రేవంత్ రాథోడ్, రాజశేఖర్, రాజేష్,వీరన్న, భిక్షపతి,కేలోత్ బిక్షపతి ,కేలోత్ స్వామి,మోతీలాల్, మోహన్,హరి,రాజు , వెంకన్న, సాయి ప్రకాశ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ కళాకారుల ప్రతిభ అద్వితీయం

### దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జే. జయంతి

హనుమకొండ , ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్ హాల్ లో ఉభయ తెలుగు రాష్ట్రాల దివ్యాంగుల సాంస్కృతిక ఉత్సవం 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి జె. జయంతి ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. దివ్యాంగులు అన్ని రంగాలలో ముందంజలో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, వారి కళలు సమాజానికి తెలిసేవిధంగా ప్రోత్సాహం అందిస్తూ, భిన్నమైన కార్యక్రమాలు చేస్తున్న విద్య ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. అతిథులుగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త, ఆరట్స్ అండ్ సైన్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బన్న అయిలయ్య మాట్లాడుతూ, దివ్యాంగులలో అద్భుతమైన కళలు దాగి ఉన్నాయని, వాటిని వెలికి తీసేవిధంగా ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు పొట్లపల్లి శ్రీనివాసరావు,ఇ. వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, దివ్యాంగ విద్యార్థుల కళలు అపూర్వంగా ఉన్నాయని వారికి భవిష్యత్తులో మా వంతు సపోర్ట్ అందిస్తామని అన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు బిల్ల మహేందర్ మా




ట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మస్థైర్యం నింపడం, వారి కళలను సమాజానికి పరిచయ చేయడం మరియు వారు సకలాంగులతో సమానంగా అన్ని రంగాలలో రాణించగలరనే భావనను కల్పించే ఆశయంతో మా ఫౌండేషన్ ద్వారా ఈ సాంస్కృతిక ఉత్సవాన్ని నిర్వహించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసిన యాభై మంది దివ్యాంగ కళాకారుల ప్రతిభ అందరిని అద్భుతంగా ఆకట్టుకుంది. వారికి ఫౌండేషన్ సభ్యులు సత్కారం చేశారు. అంతే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగ క్రీడాకారులను కూడా సన్మానించారు. కార్తీక రాజు ఆహ్వానం పలికిన ఈ కార్యక్రమంలో గురిజాల తిరుపతి రెడ్డి, కె. మాధవి రెడ్డి, అనితారెడ్డి, రోటరీ క్లబ్ నేతలు ఎస్. ప్రభాకర్, ప్రవీణ్ రావు, దేవా సంఘం నేతలు హబీబ్ మియా, లక్ష్మయ్య తదితరులు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మల్లికాంబ మనోవికాస కేంద్రం నుండి రాంలీల, కళ్యాణ్, బన్ను మనోవికాస కేంద్రం నుండి కిరణ్మయ్, టిటిడి బధిరుల పాఠశాల నుండి శరత్కళ, ఒయాసిస్ ఆశ్రమం నుండి ప్రకాశ్, స్పందన ఆశ్రమం నుండి సుచరిత పాల్గొన్నారు. ఫౌండేషన్ సభ్యులు కలకోట్ల నరేందర్, కొక్కుల కృష్ణయ్య, శ్రీనివాస్, రవి కుమార్, మల్లికార్జున్, బిల్ల సరిత, గట్టు రాధిక, గజ్జెల స్వరూపరాణి, వైద్యం వాణిరాణి, అనితారాణి, రాజిరెడ్డి, ఉషారాణి, కరుణశ్రీ తదితరులతో పాటు వివిధ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, కళాభిమానులు, విద్యార్థులు పాల్గొన్నారు.







# ధ్యానంతో మానసిక ఒత్తిడి దూరం చేసుకోవచ్చు

### డాక్టర్ ఎన్ రాంబాబు

శాయంపేట ఫిబ్రవరి 09 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి ఒక్కరు ధ్యానం చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని, మానసిక ఒత్తిడిని దూరం చేసుకోవచ్చని డాక్టర్ ఎన్ రాంబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ శ్రీరామచంద్ర మిషన్ ద్వారా హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 14 శుక్రవారం నుండి 16 ఆదివారం వరకు మూడు రోజుల పాటు నవోదయ ఉన్నత పాఠశాలలో ధ్యాన శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ధ్యాన శిబిరానికి అధిక సంఖ్యలో పాల్గొని పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని కోరారు. ధ్యాన శిబిరాన్ని ఉచితంగా ఇచ్చిన నవోదయ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ మామిడి పృద్వికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శారద. ట్రైనర్ నీరజ, అభ్యాసకులు జనార్ధన్,శాగంటి స్వామి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేత



రాయపర్తి, ఫిబ్రవరి 9(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాతృచ నర్సయ్య అనారోగ్యంతో మరణించగా ఆదివారం నరసయ్య కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి నిత్యవసర వస్తువులు అందజేసి వారి కుటుంబాన్ని ఓదార్చారు నరసయ్య కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో ఆయన వెంట మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,మాజీ సర్పంచ్ గజవెల్లి ప్రసాద్, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతాకుల రంగా రెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి,అమ్మి రెడ్డి,కోలా సంపత్,గజవెల్లి రాజు, బక్క ఎల్లయ్య, చొప్పర గట్టుమల్లు, ఎల్లస్వామి, రవి నాయక్, మహేష్, దోమల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.


## కుటుంబాన్ని పరామర్శించిన గాన్నోజు



సంగెం, ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్ సూర్య ) మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందకట్ల నరహరి అమ్మ కందకట్ల లక్ష్మీ ఇటీవల స్వర్గస్తులైనారు. ఆమె కుటుంబ సభ్యులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గన్నోజు శ్రీనివాస్ చారి కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.ఆదివారం రోజు లక్ష్మి దశదినకర్మ జరగగా ఆమె చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో మండల ,యువత నాయకులు ఆలపాటిరాజు ,మండల , గ్రామ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కుంభాభిషేకంలో పాల్గొన్న

# మంత్రులకు ఘన సన్మానం



కాళేశ్వరం ఫిబ్రవరి 09 మేజర్ న్యూస్ సూర్య: కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో ఆదివారం నిర్వహించిన మహా కుంభాభిషేకంలో పాల్గొన్న సహచర మంత్రులను ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు వారి స్వగ్రామమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లా ధన్వాడ గ్రామంలోని వారి నివాసానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ లను మంత్రి శ్రీధర్ బాబు ఘనంగా సన్మానించారు. అనంతరం ధన్వాడ గ్రామంలో మంత్రి శ్రీధర్ బాబు కుటుంబం సభ్యుల ఆధ్వర్యంలో నిర్మించిన దత్తాత్రేయ స్వామి దేవస్థానాన్ని మంత్రి సురేఖ సందర్శించి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామి చిత్రపటాన్ని శ్రీధర్ బాబు మంత్రి కొండా సురేఖ కు బహూకరించారు. వారి వెంట భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఉన్నారు.



## కుంభాభిషేకం విజయవంతం పట్ల హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్



కాళేశ్వరం ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్ సూర్య): కాళేశ్వరం దేవస్థానంలో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించిన మహా కుంభాభిషేక కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం పట్ల భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హర్షం వ్యక్తం చేశారు. ఈ మహోత్సవాలలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులను, సిబ్బందిని, కుంభాభిషేక మహోత్సవాలను విస్తృత ప్రచారం కల్పించిన పాత్రికేయులకు, జిల్లా యంత్రాంగం సలహాలు సూచనలు పాటిస్తూ సహకరించిన భక్తులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అభినందించారు.

### చేగువేరా యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



పరకాల ,ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపల్ పరిధిలోని రెండో వార్డుకు చెందిన శనిగరపు ప్రమీల కొద్ది రోజుల క్రితం మృతి చెందగా వారి కుటుంబానికి ఆదివారం చేగువేరా యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. వార్డులో ఏ ఒక్క కుటుంబానికి ఆపద వచ్చిన చేగువేరా యూత్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో యూత్ నాయకులు బొచ్చు అనిల్ , బొచ్చు కళ్యాణ్, బొచ్చు నాగరాజు, రైరకులా అనిల్, బొచ్చు కిషోర్ ,బొచ్చు రాజు, ఒంటేరు కళ్యాణ్, చరణ్ ,చిరంజీవి, మంద రోషన్, శశి కుమార్ ,శీను, బొమ్మ కంటి సృజన తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సమాయత్తం కావాలి

గోవిందరావుపేట, ఫిబ్రవరి 9 (మేజర్ న్యూస్ సూర్య): స్థానిక సంస్థల ఎన్నికలకు కాంగ్రెస్ శ్రేణులు సమయత్వం కావాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా పాలన ప్రజలకు వివరించాలని మంత్రి సీతక్క కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు నుండి ఇప్పటి వరకు ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని నాయకుల కార్యకర్తల మధ్య ఎలాంటి విభేదాలు ఉన్న మా దృష్టికి తీసుకు రావాలని అంతే తప్ప పార్టీ లైన్ దాటితే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది నాయకులు గ్రామాల్లో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉండాలి బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోషల్ మీడియాలో తప్పడు ప్రచారాలు చేస్తే వెంటనే ఖండించాలి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలములో రైతులకు ఇచ్చిన మాట ప్రకారం 2 లక్ష రైతు రుణమాఫీ చేసినం 2ఉచిత విద్యుత్ 200 యూనిట్లు,మహిళకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, బిసి కమీషన్ ఏర్పాటు, కులగణన, రైతు కమీషన్, విద్యా కమిషన్, వైశ్య కార్పొరేషన్ రైతు కూలీలకు రైతు భరోసా, సన్న వడ్లకు 500 బోనస్, సంవత్సరంలో 55 వేల ఉద్యోగాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత డీఎస్సీ వేయడమే కాకుండా ఉద్యోగాలు కూడా ఇచ్చాము. గ్రూప్ 1పరీక్ష సక్సెస్ ఫుల్ చేశాము. ఎస్సీ వర్గీకరణ పూర్తి చేశామని, 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులలో 21వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో వేశాము. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక కేవలం రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశాము. తెలంగాణ తల్లి విగ్రహ



ఆవిష్కరణ, జయ జయహే తెలంగాణ అధికారిక గేయం, తెలంగాణ కవులు, కళాకారులకు గుర్తింపు కోటి రూపాయల నగదు పురస్కారం, గద్దర్ పేరిట నంది అవార్డులు ప్రకటన సంక్షేమ హాస్టల్స్ కి డైట్ చార్జీలు, కాస్మొటిక్స్ చార్జీలు పెంచామని వివరించారు. సంక్షేమ హాస్టల్ లలో పిల్లల కోసం మటన్ నెలకు రెండు సార్లు, చికెన్ నాలుగు సార్లు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము. దావోస్ పర్యటనలో గత సంవత్సరం ఇప్పుడు కలిసి సుమారు 2 లక్షల 20 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చాం. ప్రతి నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సుమారు 15 నుండి 20 కోట్ల రూపాయల నిధులు విడుదల చేశాం. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1వ తారీఖు 5 వ తారీకు లోపల జీతాలు వేస్తున్నాము, ఆరోగ్య శ్రీ సేవల కోసం వెయ్యి కోట్లు బిల్లులు చెల్లించాం. తెలంగాణ రాష్ట్రంలో 55 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ 200 యూనిట్లు జీరో బిల్లు ఇస్తున్నాం.గ్రామ పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇస్తున్నామని అన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని వారికి ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయల సహాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. అర్హులైన అందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము.ఉద్యోగ నియామకాల్ళ కోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశామని, ఇలా అనేక పథకాలను ప్రజల్లోకి కార్యకర్తలు తీసుకుపోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## చింతంను పరామర్శించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవన్ గౌడ్



గీసుగొండ ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ (సూర్య)వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం తల్లి చింతం వెంకటలక్ష్మి ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి లాడే రమేష్,గుడిమళ్ల రవికుమార్,అల్లం నాగరాజు, సాంబశివరావు,దామోదర్ గోయిడ్,సురేష్,టి .కృష్ణమూర్తి, శివరాజ్ తదితరులు చింతం వెంకటలక్ష్మి గారి చిత్రపటానికి పూలు వేసి సంతాపం తెలిపారు.

## ఆరూరి రమేష్ ను పరామర్శించిన 14వ డివిజన్ నాయకులు



గీసుగొండ ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ (సూర్య): వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు ఆరూరి రమేష్ తల్లి ఆరూరి వెంకటమ్మ ఇటీవల మృతి చెందగా ఆదివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కు చెందిన బిజెపి,బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు ఆరూరి రమేష్ ను పరామర్శించారు.జనగామ జిల్లా జాఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్లులో డివిజన్ నాయకులు వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆరూరి రమేష్ ను పరామర్శించారు. కార్యక్రమంలో బిజెపి నాయకుడు ముడుసు నరసింహ,టిఆర్ఎస్ నాయకులు గండ్రాతి భాస్కర్,పసులాది మల్లయ్య, కొత్తపల్లి యాదగిరి,, బావండ్లపల్లి కిరణ్ కుమార్, పల్లెపాటి రమేష్ రెడ్డి, నాయిని క్రిష్ణ,పసులాది చంద్రం, మేకల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పరుచుకోవాలి



జఫర్ గడ్, ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ సూర్య: ప్రతి విద్యార్థి విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఏర్పరుచుకొని ఆ దిశగా కృషి చేయాలని డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం ,అవోపా సేవాసంఘం నాయకులు విద్యార్థులకు సూచించారు. ఆదివారం జఫర్ గడ్ మండల కేంద్రంలోఅవోపా,డీటీఎఫ్ సంయుక్తంగా 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్టును నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డీటీఎఫ్ ,అవోపా నేతలు మాట్లాడుచూ ప్రతీ విద్యార్థి పోటీ పరీక్షలపై అవగాహన కలిగిఉండాలని,సబ్జెక్ట్ మీద పట్టు సాధించిన విద్యార్థులుఎక్కడైనా రాణించగలుగుతారన్నారు.వచ్చె నెలలో జరుగనున్న పదవతరగతి పబ్లిక్ పరీక్షలో మంచి మార్కులు సాధించాలని వారు కోరారు. అనంతరం విజేతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తమ్మడపల్లి -జి విద్యార్థిని చిలువేరు మౌనశ్రీ ప్రథమ బహుమతి, ఇదే పాఠశాలకు చెందిన సముద్రాల తేజస్విని ద్వితీయ,జఫర్ గడ్ ఉన్నత పాఠశాలకు చెందిన జబీన్ ఫాతిమా తృతీయ బహుమతిని పొందారు.ఈ సందర్భంగా విజేతలను నిర్వాహకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సురేష్ ,బెలిదె పూర్ణచందర్ ,దొడ్డ రాజ్ కుమార్ , గందె సోమన్న,బోనగిరి శ్రవణ్ కుమార్ , సీనియర్ ఉపాధ్యాయులు చిలుకమ్రి వెంకటాచార్యులు, బజ్జూరి మెడికల్ కృష్ణమూర్తి, బెలిదె హరిశంకర్ ,అక్షిత్ ,అజిత్ ఖాన్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.విజేతలు వీరేజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తమ్మడపల్లి -జి విద్యార్థిని చిలువేరు మౌనశ్రీప్రథమ బహుమతి, ఇదే పాఠశాలకు చెందిన సముద్రాల తేజస్విని ద్వితీయ,జఫర్ గడ్ ఉన్నత పాఠశాలకు చెందిన జబీన్ ఫాతిమా తృతీయ బహుమతిని పొందారు. ఈ సందర్భంగా విజేతలను నిర్వాహకులు అభినందించారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకుంటాం

హనుమకొండ, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ సూర్య: భారత రాజ్యాంగాన్ని దుష్ట శక్తుల నుంచి రక్షించుకుంటామని రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య, అడ్వొకేట్ దండు మోహన్, మాజీ జెడ్పిటిసి ఓరెం సమ్మయ్య లు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ పరిరక్షణ సమితి వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ బండి అశోక్ అధ్యక్షతన హన్మకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి జ్ఞాన మాలాంకరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే మహోన్నతమైన భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రదర్శించే భారత రాజ్యాంగాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రూపొందించారన్నారు. మనువాద, మతతత్వ మూకలు ఈ దేశ గొప్ప రాజ్యాంగాన్ని మార్చి మనుస్మృతిని అమలు చేయడానికీ కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే ఈ దేశ మూలవాసులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు కల్పించిన హక్కులు హరించి వేస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పోతుల కొమ్మలు, శేషాద్రి నాగులు, సురాశి కృష్ణ, వంగేటి రాజమౌళి, జట్టి నర్సయ్య, అంకేశ్వరపు ఎల్లస్వామి, పప్పుల రమేష్, లింగారావు, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి

## బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి

రాయపర్తి, ఫిబ్రవరి 9(మేజర్ న్యూస్ సూర్య):స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని మైలారం గ్రామంలోని ఆయన నివాసంలో జెతురం తండా గ్రామ పంచాయతీ పరిధిలోనీ రావుల తండా కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున బిఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన గులాబి కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పైన నమ్మకం కోల్పోయారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజల్లో ఎండగట్టి బి ఆర్ ఎస్ పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మండల నాయకులు జినుగు అనిమి రెడ్డి,రంగు కుమార్ గౌడ్,పూస మధు,రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు సురేందర్



రాథోడ్ నాయక్,తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,లేతాకుల రంగా రెడ్డి,లేతాకుల మధుకర్ రెడ్డి,అమ్మి రెడ్డి,గారే నర్సయ్య, ఐత రాౌచందర్, ఎల్లస్వామి, కోలా సంపత్, జాటోత్ అనిల్, నేతవత్ శ్రీధర్, నర్సింహా, భద్రు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్

### బోనస్ పేరుతో బోగస్ మాటలు చెప్పారు

### హామీలు అమలు చేయకుండా గ్రామాలలో ఎలా తిరుగుతారు

### కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఫైర్

నర్సంపేట, ఫిబ్రవరి 9,మేజర్ న్యూస్ (సూర్య): 2లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని 50 శాతం మందికి కూడా పూర్తి చేయకుండా రైతులను మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 2లక్షల పైన రుణం ఉన్న రైతులు మిగతా డబ్బులు బ్యాంకులకు చెల్లించారు. రుణమాఫీ అవుతుందనుకుంటే రైతులు మళ్ళీ అప్పుల పాలు చేశారని పేర్కొన్నారు. రైతుకు భరోసా కింద 15 వేలు ఇస్తామని చెప్పి 12 వేలకు తగ్గించారు.వాయిదాలతో కాలం వెల్లదీస్తున్నారు. అని అన్నారు.పెట్టుబడి సాయానికి కోతలు పెట్టి ,ఎకరాకు 500 బోనస్ బోగస్ బోగస్ గా మార్చారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 86,40,000 క్వింటాళ్ళ దాన్యానికి సంబంధించిన 432 కోట్ల రూపాయల బోనస్ చెల్లింపులు పెండింగ్ లోనే ఉన్నాయి.ఇంత వరకు రైతుల ఖాతాల్లో బోనస్ డబ్బులు జమ కాక రైతులు అదికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకునే వారు లేరు.కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం దండగలా మారింది. కాంగ్రెస్ అనాలోచిత నిర్ణయారతో రైతు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు వెంటనే బోనస్ డబ్బులు చెల్లించాలి.స్థానిక సంస్థల



ఎన్నికల ముందే ఈ హామీలను పూర్తి చేసి గ్రామాల్లోకి రావాలి.లేదంటే ప్రజాతిరుగుబాటు తప్పదు.మీ బూటకపు 420 హామీలు,బోగస్ గా మారిన బోనస్ లను ప్రజలు గమనిస్తున్నారు.తక్షణమే పెండింగ్ లో ఉన్న బోనస్ డబ్బులను విడుదల చేయాలని రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు.

# కుల బహిష్కరణ చేశామనే ఆరోపణ అవాస్తవం



### కల్లుగీయని వారికి చెట్లు కేటాయించలేదు

### గౌడ సంఘం ప్రెసిడెంట్ మాచర్ల రామస్వామి

మల్లూర్, ఫిబ్రవరి 09 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో తనను కుల బహిష్కరణ చేశారంటూ చేసిన ఆరోపణ అవాస్తవం అని అందులో ఎలాంటి నిజం లేదని గౌడ సంఘం అధ్యక్షులు మాచర్ల రామస్వామి గౌడ్ తెలిపారు.

తాడిచర్ల గ్రామంలో రెండు గౌడ సంఘాలు అందుబాటులో ఉన్నాయని అందులో ఒకటైన మాచర్ల పల్లె సంఘంలో కులవృత్తిని నమ్ముకొని కల్లు గీసుకుంటూ జీవనం సాగిస్తున్న ప్రతి ఒక్క సభ్యుడికి తాడి చెట్లు కేటాయించడం జరిగిందని అందులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా పాళ్ళు ఇవ్వడం జరిగిందని తెలిపారు. సంఘంలోని అందరి సభ్యుల అభిప్రాయం మేరకు కేవలం తాళ్లు ఎక్కని వారికి మాత్రమే తాడిచెట్లు కేటాయించలేదని ఆయన తెలిపారు. చెట్లు ఎక్కనివారికి తాడిచెట్ల కేటాయింపు చేస్తే కులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఇతర సభ్యులకు అన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఇట్టి నిర్ణయంతో ఏ సభ్యునికి ఎలాంటి నష్టం జరగలేదని, తాడిచెట్టు ఎక్కి ఉపాధి పొందే సంఘంలోని ప్రతి సభ్యుడికి తాడిచెట్లలో పాలు ఇవ్వడం జరుగుతుందని రామస్వామి అన్నారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం నుండి గీత కార్మికులకు లభించే పెన్షన్ కోసం ఐడి కార్డు తీసుకొని పెన్షన్ పొందుతున్న సదరు వ్యక్తి కుల బహిష్కరణ చేశారంటూ గౌడ సంఘం సభ్యులపై అర్ధరహితమైన ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కన్స్యూమర్ రైట్స్ ఫోరమ్ జిల్లా చైర్మన్ గా గోవర్ధన్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఫిబ్రవరి 09 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా డబ్ల్యూ సి ఆర్ చైర్మన్ గా సిరంగి గోవర్ధన్ ,వైస్ చైర్మన్ గా గుండాల సునిల్ చంద్ర,సురేష్ లతిష్, శ్రీనివాస్ లకువరల్ కన్స్యూమర్ రైట్స్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ నలమాస శ్రీకాంత్ ఆదివారం బాధ్యతలు అప్పగించారు.వరల్ కన్స్యూమర్ రైట్స్ వ్యవస్థాపకులు జాతీయ చైర్మన్ నలమాస శ్రీకాంత్ ఆధ్వర్యం లో హనుమకొండ లోని రాధా కన్వెన్షన్ హాల్ లో నూతన కమిటీల ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ గోవర్ధన్ లతో పాటు సునిల్ చంద్ర ,సురేష్ లు శ్రీకాంత గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.కమిటీ ఆదేశాల తో జిల్లా ప్రజల కోసం వినియోగదారుల సేవా సంబంధిత సేవలు అందిస్తామని నూతన కమిటీ హామీ ఇచ్చారు.






## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కమల



పరకాల, ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు కు చెందిన శనిగరపు ప్రమీల కొద్ది రోజుల క్రితం మృతి చెందగా ఆదివారం మృతిరాలి కుటుంబాన్ని యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కమల పరామర్శించి వారికి ఆర్థిక సహాయంగా 25 కేజీల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బొచ్చు అనిల్, కోడెపాక రాకేష్, బొచ్చు విద్యాసాగర్, మంద ప్రదీప్, బొచ్చు ప్రేమ్, ఒంటేరు రాహుల్, బొచ్చు టోని తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ నాయకులు



పర్వతగిరి (ఫిబ్రవరి 9 )సూర్య న్యూస్: పర్వతగిరి మండల కేంద్రంలోని గాయత్రి గార్డెన్లో చిన్నారులను మండల కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ దౌలత్ నగర్ గ్రామానికి చెందిన అంజాద్ పాషా వారి కూతురు కుమారులనూతన వస్త్ర మరియు పంచ గట్టున కార్యక్రమానికి హాజరై వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి కోఆప్షన్ ఎండి సర్వర్ సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య ధోనికి కొమురయ్య అయినవోలు దేవస్థానం డైరెక్టర్ వెంకటేశ్వర్లు అబ్రపురి వెంకటేశ్వర్లు పర్వతగిరి టౌన్ అధ్యక్షులు కు సం రామచందర్ బూత్ కన్వీనర్ వంగసాయి పర్వతగిరి మాజీ ఉప సర్పంచ్ రంగు జనార్ధన్ ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు కనకరాజు బొట్ల వెంకన్న ఎస్టి సెల్ నాయకులు కిషన్ నాయక్ బొమ్మెర సుధాకర్ తధితరులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు

## మోదీ నాయకత్వంపైనే ప్రజల నమ్మకం

### బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి



పరకాల ,ఫిబ్రవరి 09, మేజర్ న్యూస్ సూర్య: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం తో దేశ ప్రజలు మోదీ నాయకత్వాన్ని బలప రుస్తున్నారన్న దానికి నిదర్శనమని బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి పూర్ణ చారి అన్నారు. రాబో యే రోజుల్లో తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం ఖాయమని ఆయన అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రోజు రోజుకు భారతీయ జనతా పార్టీని దేశ వ్యాప్తంగా ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. గతంలో ఆప్ పార్టీ తప్పుడు హామీలతో, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడంతో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా, స్వచ్ఛమైన సుపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోదీని దేశ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎలా గద్దెదించారో, ప్రస్తుతం ఢిల్లీ ఎన్నికల్లో కూడా ప్రజలు అలాంటి తీర్పే ఇచ్చారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమన్నారు. తెలంగాణలో రాబోయేది రామ రాజ్యమే అని ఆయన అన్నారు.

## బెజవాడ దుర్గాదేవి దర్శించుకున్న మార్నేని దంపతులు



వర్దన్నపేట. ఫిబ్రవరి10(మేజర్ న్యూస్ సూర్య ); వర్దన్నపేట నియోజకవర్గ కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు - మధుమతి దంపతులు వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుని బెజవాడ కనదుర్గమ్మనీ దర్శించుకునీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రాయపర్తి మండలంలో

# బీఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ



### కారు దిగి హస్తం గూటికి పయనమైన కీలక నేత

### మండలంలో బిఆర్ఎస్ కు గడ్డుకాలం

వర్దన్నపేట.ఫిబ్రవరి10(మేజర్ న్యూస్ సూర్య ); రాయపర్తి మండలంలో స్థానికసంస్థల ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని ఎదురు దెబ్బ తగిలింది. మండలంలో మంచి పట్టున్న బిల్లా సుదీర్ రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునోనున్నారు.సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ లో ఉన్న ఆయన గతంలో రాయపర్తి సోసైటీ చైర్మన్ గా పనిచేశారు. అనూహ్య పరిణామాల వల్ల నియోజకవర్గంలో సరైన పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. తమకు ఉన్నతమైన పదవి ఆశ చూపి పార్టీ లో చేర్చుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు అనుకున్న స్థాయిలో పదవితో పాటు గౌరవ మర్యాదలు ఇవ్వకుండా తనను వాడుకున్నట్లు సుధీర్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ తరుణంలో బిల్లా బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేశారు ఆయనకు చుట్టు పక్కల మండలాల్లో స్థానిక ప్రజలతో మంచి సంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో సుధీర్ రెడ్డి పార్టీని వీడటం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని చెప్పుకోవచ్చు. గత అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపు ఎర్రబెల్లి విజయం వెనుక సుధీర్ రెడ్డి హస్తం ఉందని పలువురు బాహాటంగానే గ్రామాల్లో చర్చించుకుంటున్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ అంటేనే మండలంలో సుధీర్ రెడ్డి అనేలా పేరు తెచ్చుకున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు బిల్లా ప్రతిపక్షంలో ఉండి దయాకర్ రావు కు ముచ్చెమటలు పట్టించిన నేతగా పేరుంది. మండలంలో ఎర్రబెల్లి ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ఏదైనా కార్యక్రమం చేపట్టాలంటే ముందుగా బిల్లా ఇంటికి పోలీసులను పంపించి గృహ నిర్బంధం చేసిన దాఖలాలు ఎన్నో ఉన్నట్లు మండలం ప్రజలు చెప్పుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సుధీర్ రెడ్డి తో పాటు కొంత మంది మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకోనునట్లు తెలుస్తోంది.

#### బీఆర్ఎస్ ను వీడనున్న ముఖ్య నాయకులు

సుధీర్ రెడ్డి తో పాటు మండలంలో సుధీర్ఘ కాలంగా తెలంగాణ ఉద్యమం లో కీలకంగా పనిచేసిన ఎండీ.నయీమ్ తో పాటు మండల రైతుబంధు సమితి అధ్యక్షులుగా పని చేసిన ఆకుల సురేందర్ రావు తో పాటు పలువు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పార్టీని వీడనున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు టీడీపీలో ఉన్నప్పటి నుండి అత్యంత సన్నిహితంగా ఉన్న ఆకుల సురేందర్ రావు పార్టీని వీడటం బీఆర్ఎస్ కు తీవ్ర నష్టమని పలువురు బాహాటంగానే చెబుతున్నారు

#### రేపు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న సుధీర్ రెడ్డి

బిల్లా సుధీర్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ ముఖ్య నాయకులు రేపు గాంధీ భవన్ లో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోనున్నారు. ఆ తర్వాత మండలంలో పెద్ద ఎత్తున కార్యక్రమం ఏర్పాటు చేసి 5000 మందిని వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేర్పించేలా ప్లాన్ వేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మండలంలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారనుంది. దీంతో మండలంలో తమ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీని వీడకుండా మాజీ మంత్రి ఎర్రబెల్లి ఎలాంటి వ్యూహాలు రచిస్తారో వేచి చూడాలి.

# ఘనంగా పిఆర్‌టియు టిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జెండా ఆవిష్కరించిన తిరుపతి రెడ్డి,రవిందర్ రెడ్డి

### విశ్రాంత ఉపాధ్యాయులకు ఘన సన్మానం

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి9 మేజర్ న్యూస్(సూర్య): వరంగల్ లో పి అర్ టి యు ఆవిర్భావ దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు.ఫిబ్రవరి 9 రాష్ట్ర పి ఆర్ టి యు టి ఎస్ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం పి ఆర్ టి యు టి ఎస్ భవన్ లో నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పి ఆర్ టి యు టిఎస్ జెండా ను వరంగల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవిందర్ రెడ్డి, మంద తిరుపతి రెడ్డి లు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు వ్యవస్థాపక అధ్యక్షులు కీ.శే.సామల యాదగిరి పుట్టిన రోజును (ఫిబ్రవరి -09) పి ఆర్ టి యు టీఎస్ ఆవిర్భావ దినోత్సవంగా జరుపుకోవడం ఆయనకు నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు. హన్మకొండ ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి,వరంగల్ ప్రధాన కార్యదర్శి ఎండి గఫూర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల కోసం ఆయన స్థాపించిన ఈ సంఘం కాలక్రమంలో అతిపెద్ద సంఘంగా ఆవిర్భవించి ఉపాధ్యాయుల అనేక సమస్యల పరిష్కారానికి దారి చూపింది అన్నారు. కీర్తిశేషులు శ్యామల యాదగిరి కి ఘన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.అనంతరం ఉభయ జిల్లాల అధ్యక్షులు మాట్లాడుతూ పి ఆర్ టి యు టి ఎస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి నేడు 10 ఫిబ్రవరి నల్గొండలో నామినేషన్ వేస్తున్నాడని ఉపాధ్యాయులందరూ భారీగా



తరలిరావాలని రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.అనంతరం ఇటీవల పదవీ విరమణ పొందిన వారిని ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఘనంగా శాలువాతో సన్మానించారు.ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కాజీపేట కేంద్రంగా నూతన**

**రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి**

**మానుకోటలో లోకో మోటివ్**

**పీఓహెచ్ వర్క్ షాపు ఏర్పాటు చేయాలి**

**రైల్వేలో తెలంగాణ**

**ప్రాజెక్టులపై కేంద్రం నిర్లక్ష్యం తగదు.**

**బీఆర్ఎస్ కేసముద్రం మండల**

**అధ్యక్షులు నజీర్ అహ్మద్**



కేసముద్రం,ఫిబ్రవరి 9:తెలంగాణలో రైల్వే ప్రాజెక్ట్ లపైన కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుండడం సబబు కాదని బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్ అన్నారు. ఆదివారం నజీర్ అహ్మద్ మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక ఆదాయం తెలంగాణ నుండే వస్తుందని కాని ఇక్కడ అభివృద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. విభజన హామీలో భాగంగా కాజీపేట కేంద్రంగా రైల్వే డివిజన్ తక్షణమే ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.అత్యధిక గిరిజన జనాభా కలిగిన మహబూ బాబాద్ జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు హామీ నెరవేర్చలేదని, కాజీపేటలో స్థలం లేక ఆగిపోయిన లోకోమోటివ్ పీఓహెచ్ వర్క్ షాపు మహబూబా బాద్ జిల్లాలో ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశం కల్పించాలని నజీర్ అహ్మద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**మానుకోట మాజీ సర్పంచ్ నెహ్రూ నాయక్**

**కుటుంబానికి పరామర్శ.**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు**

**అంబటి మహేందర్ రెడ్డి**

**కాంగ్రెస్ మండల నాయకులు**

**చిలువేరు సమ్మయ్య గౌడ్**

**బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్**



కేసముద్రం, ఫిబ్రవరి 9:మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నేరడ గ్రామం కాకులబోడు కీమా తండా కు చెందిన మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ మాతృమూర్తి భూక్య లక్ష్మి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ఆదివారం నెహ్రూ నాయక్ కుటుంబాన్ని పరామర్శించి,తమ ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో వీరి వెంట రమణ,ఇస్లావత్, ఎర్రం శెట్టి అశోక్,నవీన్,రాజు తదితరులు ఉన్నారు.

# ఘనంగా మున్నూరు కాపు వార్షిక సమావేశం...



కేసముద్రం,ఫిబ్రవరి 9 : మున్నూరు కాపు కేసముద్రం పట్టణ సంక్షేమ సంఘం14వ వార్షికోత్సవ సర్వసభ్య సమావేశం ఆదివారం రాజలింగం తోటలో జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, మండల సంక్షేమ సంఘం అధ్య క్షులు చందా గోపి,రావుల మురళి,గుంజ పోదుగు కొమ్మన్న, నల్ల కిరణ్, పిన్ని రాము ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన కమిటీ అధ్యక్షులుగా ఆగే రాము ,ఉపాధ్యక్షులుగా గుంజపోదుగు రాజశేఖర్ , బనిశెట్టి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గొట్టం సుభాష్, సహాయ కార్య దర్శిగా పూజల సతీష్, దబ్బేటి సంతోష్ కోశాధికారిగా పూజారి అమరేందర్ లను ఎన్నుకున్నారు.అనంతరం ఇటీవల రీజనల్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులుగా నియమితు లైన రావుల మురళి ని సంఘం శాలువాలతో ఘనంగా సన్మా నించింది.ఈ కార్యక్రమంలో గుంజపోదుగు శ్రీనివాస్ ,



ముత్యాల శివకుమార్, గొట్టం లక్ష్మీనారాయణ, తోట మధుసూదన్, సుందరి వెంకన్న,తరాల వెంకన్న, రేణికుంట్ల సుధాకర్, దల్వాయి శ్రీనివాస్,తరాల సుధాకర్, రేణికుంట్ల శ్రీకర్ తో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక





పరకాల రూరల్ ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు పరకాల మండలం లక్ష్మి పురం గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నూతన గ్రామ శాఖ కమిటీని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ కి పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల గుండెచప్పుల మహాసభను అతి త్వరలో తేదీ ప్రకటిస్తామని ప్రతి ఒక్కరూ డప్పును కలిగి ఉండాలని మాదిగల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఎస్సీ వర్గీకరణ అంశంపై కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రభుత్వం మాదిగలకు రావలసిన వాటాన్ని ఇవ్వకుండా మరోసారి మాదిగల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతుందని మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ ప్రకటించి ఇవ్వకపోతే వాటా స్థానిక సంస్థల ఎలక్షన్ లో మాదిగలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. లక్ష్మీపురం నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా మంగళపల్లి రమేష్ మాదిగ .ఉపాధ్యక్షులుగా మంగళపల్లి తిరుపతి .చిలువేరు అనిల్ మాదిగ.లు ప్రధాన కార్యదర్శిగా చిలువేరు తిరుపతి మాదిగ .కార్యదర్శిగా మంగళపల్లి రమేష్. చిలువేరు కుమారస్వామి మాదిగ . ప్రచార కార్యదర్శిగా మంగళపల్లి గని మాదిగ. కోశాధికారిగా మంగళపల్లి రాజు మాదిగ.సుగౌరవ సలహాదారులుగా చిలువేరు మల్లయ్య మాదిగ .చిలువేరు శంకర్ మాదిగ. మంగళపల్లి కుమారస్వామి మాదిగ. రేణికుంట్ల సుభాష్ మాదిగ. మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ.లు కార్యవర్గ సభ్యులుగా రేణికుంట్ల సిద్దు .మంగళపల్లి సాంబయ్య. మంగళపల్లి రాజు. బుచ్చయ్య. మంగళపల్లి సాయి. కొండలు మాదిగ.లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం గ్రామ మాదిగ కుల పెద్దలు మంగళపల్లి రాజయ్య సాంబయ్య మంగళపల్లి బుచ్చయ్య చిలువేరు నరేష్ మాదిగ మాజీ వార్డు సభ్యులు మంగళపల్లి మహేష్ చిలువేరు తిరుపతి మంగళపల్లి శివ జాపత్రి రాజయ్య మాదిగ మంగళపల్లి సతీష్ మాదిగలు మాదిగమహిళలు విద్యార్థులు అనుబంధ సంఘ నాయకులు డప్పు కళాకారులు పాల్గొన్నారు.

# నాగారంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





**ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..**

**2001-2002. పదవ తరగతి బ్యాచ్**

పరకాల రూరల్ ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్: పరకాల మండలం నాగారం గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వం పాఠశాలలో 2001- 2002 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. చదువు నేర్పిన గురువులను ఆహ్వానించి వారితో జ్యోతి ప్రజ్వలన చేయించడం జరిగింది. అనంతరం చదువు నేర్పి మృతి చెందిన గురువుల కోసం రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థులు చదువుకున్న రోజులలో జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చదువు నేర్పిన గురువులకు శాలువాలతో సన్మానించి పూల మొక్కలు బహుకరించడం జరిగింది. అనంతరం విద్యార్థులందరూ గురువుల ఆశీస్సులు తీసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒక్కసారిగా అందరూ కలుసుకోవడంతో అలైబలై తీసుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పోకిరి చేష్టలను గుర్తు చేసుకుంటూ ఒకరి బాధలు ఒకరు పంచుకుంటూ ఆటపాటలతో విందు వినోదాలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చదువు నేర్పిన గురువులు మరియు పూర్వా విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికల చదువు.. ఇంటికి వెలుగు





**- మత పెద్దలు మౌలానా అమ్మర్ అభిద్**

**- మదర్సా - యే- ఇస్లామియా రౌజాతుల్ బనాత్**

**బాలికల అరబ్బీ పాఠశాలలో అవగాహన సదస్సు**

మరిపెడ,ఫిబ్రవరి 09,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మున్సిపల్ కేంద్రంలో హౌసింగ్ బోర్డ్(సీతారాంపురం) శివారులో ఉన్న మదర్సా - యే- ఇస్లామియా రౌజాతుల్ బనాత్ బాలి కల అరబ్బీ పాఠశాల మదర్సా లో “దీని ఇల్మ్” పట్ల అవగాహన సదస్సు జరిగినది.ఈ సదస్సులో మత పెద్దలు మౌలానా అమ్మర్ అభిద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.”దీన్ ఇల్మ్” యొక్క ప్రాముఖ్యతను వివరించారు.మదర్స ప్రిన్సిపల్ మౌలానా సాధిక్ పాషావిద్యార్థుల విద్యాభ్యాసం,నడవడిక గురించి,వారి యొక్క ప్రవర్తన, విద్యాభ్యాసన,మదర్స గురించి వివరించారు.మదర్సా వైస్ ప్రిన్సిపాల్ హాఫీజ్ సాజిద్ ఖురాన్ కంప్లీట్ చేసిన విద్యార్థి నలకు బహుమతులు అందజేయడం జరిగింది.మదర్సా సదర్ సయ్యద్ సర్వర్ సదస్సుకు వచ్చిన మత పెద్దలకు షీల్డు బహుకరించినారు.సభకు వివిధ గ్రామాల నుండి ముస్లిం మతపెద్దలు,సోదరీ సోదరీమణులు పెద్ద ఎత్తున వచ్చి సభను విజయ వంతం ముస్లిం సోదర సోదరీమణులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మరిపెడ బంగ్లా ముస్లిం పురప్రముఖులు, సీతారాంపురం,హౌసింగ్ బోర్డ్ మత పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల ఉద్యమకారుడు ప్రభాకరన్న

### ప్రెస్ మిత్రుల ఆధ్వర్యంలో చెప్యాల ప్రభాకర్ యాది సభ

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 09(మేజర్ న్యూస్ సూర్య):ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే ఉద్యమకారుడు చెప్యాల ప్రభాకర్ అని దళిత, బహుజన, రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు కొనియాడారు. భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, జేఏసీ జిల్లా కో చైర్మన్, బి ఎస్ పి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు చెప్యాల ప్రభాకర్ ఇటీవల గుండెపోటుతో మరణించాడు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ప్రెస్ మిత్రుల ఆధ్వర్యంలో చెప్యాల ప్రభాకరన్న యాది సభ ను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు వక్తలు, నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెప్యాల ప్రభాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని తెలంగాణ, ప్రజా ఉద్యమకారులు, రాజకీయ నాయకులు చెప్యాల ప్రభాకర్ తో తమకు ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అలుపెరుగని పోరాటం చేసిన ప్రభాకర్, మన మధ్య నుండి భౌతికంగా



దూరమైన ఆయన ఆశయాల దిశగా పనిచేయాలని పలువురు కోరారు. ఈ కార్యక్రమంలో దళిత, బహుజన, తెలంగాణ ఉద్యమ, రాజకీయ, ప్రజా సంఘాల నేతలు, భీమదేవరపల్లి మండల ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

**ఉపాధ్యాయ సమస్యలపైపోరాడడంలో**

**ముందుండేది పిఆర్టియు**

**పిఆర్ టియు మండలశాఖఅధ్యక్షులు**

**ఘనంగాపిఆర్టియు ఆవిర్భావదినోత్సవవేడుకలు...**



నెల్లికుదురు ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్(సూర్య) ఉపాధ్యాయ సమస్యలపై పోరాడి పరిష్కార దిశగాముందుండేది పి ఆర్ టి యు మాత్రమేనని టి ఆర్ టి యు మండలఅధ్యక్షులుకొత్త నరసింహారెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోపి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొనిపి ఆర్ టి యు జెండాను కొత్త నరసింహారెడ్డి చిత్రం మీదుగాఎగురవేసి,పి ఆర్ టి యు సీనియర్ లీడర్ రిటైర్డ్ పిడి గొట్టుముక్కుల యాకిరెడ్డిని పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం అధ్యక్షప్రధానకార్యదర్శులు కొత్త నరసింహారెడ్డి,గొట్టిముక్కుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూపి ఆర్ టి యు సంఘ బలోపేతానికి ప్రతి ఉపాధ్యాయులకు కృషి చేయాలని,ఉపాధ్యాయుల సమస్యలను కలిసికట్టుగా పోరాడి సాధించుకుందామని అన్నారు.మన ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డినిమొదటి ప్రాధాన్యత ఓటు వేసి శాసన మండల కి పంపాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులులక్ష్మణ్,ఫణీంద్ర,వెంకట్ రెడ్డి,లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**కంఠ మహేశ్వర స్వామి ఆలయ**

**పూజ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి**



చెన్నారావుపేట ఫిబ్రవరి 9,మేజర్ న్యూస్ (సూర్య ):లింగగిరి గ్రామంలో ఆదివారం రోజున కంఠ మహేశ్వర స్వామి ఆలయ పూజ కార్యక్రమానికి హాజరైన నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షుడు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

**త్వరలో హాస్టల్ విద్యార్థుల సమ్మేళనం**

**- సోమవారపు వీరస్వామి**



మరిపెడ,ఫిబ్రవరి 09,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో 1977 నుండి 2024 వరకు చదివిన హాస్టల్ మెంట్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని అతి త్వరలో నిర్వహించనున్నట్లు సోమవారపు వీరస్వామి తెలిపారు.ఆదివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు 1977 నుండి 2024 వరకు మరిపెడ కార్గిల్ సెంటర్ దగ్గర సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం నందు చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని త్వరలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇప్పటి వరకు సుమారు 100 మంది ని గుర్తించినట్లు ఆయన తెలిపారు.ఈ హాస్టల్లో చదువుకున్న విద్యార్థులు ఎవరైనా ఉంటే సోమవారపు వీరస్వామిని కలుసుకోవాలని వివరాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గంపల హుస్సేన్,బాష్పంగు వెంకన్న,బూర్గుల వెంకన్న, తప్పట్ల వెంకన్న,బుచ్చయ్య డీలర్,జానయ్య,మల్లయ్య వై శ్రీనివాస్,ఎం.,వెంకన్న అయోధ్య నారాయణ,డి.వెంకన్న,జిన్న లచ్చయ్య,తదితరులు ఉన్నారు.

### చిన్నతనం నుండే ప్రజాసేవలో

### నిమగ్నమైన అశోక్ ముదిరాజ్

### గ్రామపంచాయతీ ఎన్నికలలో యువత ముందుండాలి



కేసముద్రం,ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతతోనే సాధ్యమవుతుందని అశోక్ ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలం లోని అర్పనపల్లి గ్రామానికి చెందిన బుడిగబోయిన అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ..చిన్నతనం నుండి సీఎం సలహా దారులు వేం నరేందర్ రెడ్డి చూపిన మార్గంలో నడుస్తూ,ప్రజలకు సేవ చేస్తూ వస్తున్నానని,తాను సంపాదించిన దాంట్లో కొంత ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి ఖర్చు పెడతానని అన్నారు.రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేం నరేందర్ రెడ్డి ఆశీస్సులతో సామాజిక వర్గ పూర్తి మద్దతుతో ఎన్నికల బరిలో ఉంటానని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉంటూ తనకు తోచిన సహాయం ప్రజలకు అందిస్తూ నాయకుడుగా ఎదగాలనే దృఢ సంకల్పం తో ప్రజల ముందుకు రాబోతున్నానని అన్నారు. గ్రామాలలో అభివృద్ధి చేసే యువత ప్రత్యక్ష రాజకీ యాలలోకి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. గ్రామంలో ఇప్పటివరకు తాను అందించిన సహకారం వల్ల గ్రామస్తుల మద్దతు తనకు ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఏది ఏమైనాప్పటికీ గ్రామాలు అభివృద్ధిలోకి రావాలంటే యువతతోనే సాధ్యమవు తుందని అది కాంగ్రెస్ పార్టీలోనే నెరవేరుతుందని ఆయన అన్నారు.

### నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



డోర్నకల్ 09: మేజర్ న్యూస్ (సూర్య)సిపిఐ డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ నల్లు.సుధాకర్ రెడ్డి కూతురు వివాహం సందర్భంగా వదువరులను ఆశీర్వదించిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, మాజీమంత్రి ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్, గార్లపాటి.వెంకట్ రెడ్డి,బోడా శ్రీను తదితర నాయకులు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు

### నూతన వధూవరులను

### ఆశీర్వదించిన బిజెపి నాయకులు



నెల్లికుదురుఫిబ్రవరి 9 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనిపెద్దతండాకి చెందిన బిజెపి సీనియర్ నాయకులుసురేష్ వివాహానికి ఆదివారం జాతీయ ఎస్టీ సెల్ కమిషన్ సభ్యులుజాటోత్ హుస్సేన్ నాయక్ , మండలంలోనిబిజెపినాయకులు చందురాజుయాదవ్,పర్నె ప్రభాకర్ రెడ్డి,తోట రమేష్,సాయి, సురేష్ యాకి రెడ్డి, నక్క యాకన్నా నాయకులతో పాటుమండల సీనియర్ జర్నలిస్టులుసింగరం నాగేంద్రప్రసాద్,బొడ్డు అశోక్,మస్కపురి కుమార్,జగన్ ,జిలకర శ్రీధర్,గ్రామ నాయకులు కోయెడి వెంకటేశ్వర్లు, నక్క హరీష్, మాధవ్ లాల్, సురేందర్,పాపారావు, ముస్తఫా,పాల్గొని నూతన వధూవరులు సురేష్ సుధారాణి దంపతులను ఆశీర్వదించారు.

## మంత్రి సీతక్క చేతుల మీదుగా

# మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెరిట్ స్కాలర్షిప్స్





కొత్తగూడ ఫిబ్రవరి 09 (మేజర్ న్యూస్ (సూర్య)ములుగు నియోజకవర్గంలోనికొత్తగూడ మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థినులకు మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మెరిట్ స్కాలర్షిప్ లను ఆదివారం రోజున స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు సీతక్క చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నిరుపేద విద్యార్థినులకు చేయూతనందించినందుకు మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ బానోత్ వెంకన్న మాట్లాడుతూ కొత్తగూడ ప్రభుత్వ కళాశాల 40 మంది విద్యార్థినులకు మలబార్ గోల్డ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సుమారు మూడు లక్షల రూపాయలు మెరిట్ స్కాలర్షిప్స్ రావడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల అధ్యాపకులు అరుణ్ కుమార్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతుల పంటలు ఎండనీయం





### రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే

### కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

### ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్..

కేసముద్రం,ఫిబ్రవరి 9: రైతుల పంటలు ఎండనీయమని, రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. కేసముద్రం మండలంలోని వట్టివాగులో నీళ్లు లేక రైతులు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ వట్టి వాగులోకి ఎస్సారెస్పీ నీళ్లు తీసుకు రావడానికి కేసముద్రం, నెల్లికుదురు మండలాల నాయకులు, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి తో కలిసి ఆదివారం తీగరాజు పల్లి డిబిఎమ్ 48 ఎస్ ఆర్ ఎస్ పి కాలువను,అదేవిధంగా తిమ్మాపురం, సీతా రాంపూర్ మట్టును సందర్శించారు.ఈ సందర్భంగా ఇక్కడ ఐదు చెరువుల నీళ్లు కలిసి అవుట్ ఫ్లోతో నీరు వస్తుందని ఈ.ఈ నారాయణ తెలిపారు. ఎస్సారెస్పీ నీటితో ఎలుగూరు చెరువు నిండి వట్టి వాగులోకి వచ్చే అవకాశం ఉన్నది. కేసముద్రం మండలం సప్పిడి గుట్ట డిబిఎం 48 14 ద్వారా గేటు మూయ నీయకుండా నిరంతరం నీళ్లను పంపిస్తే కేసముద్రం పెద్దాయి చెరువు,వట్టి వాగులోకి నీళ్లు వచ్చే అవకాశం ఉంది కాబట్టి సప్పిడి గుట్ట వద్ద కాపలా పెట్టి గేట్లు మూయ నీయకుండా చూడాలని ఇరిగేషన్ ఏఈ ని ఎమ్మెల్యే మురళి నాయక్ ఆదేశించారు.ఈ రెండు మార్గాల ద్వారా వట్టి వాగులోకి నీరు వచ్చే విధంగా చూడాలని ఈ.ఈ నారాయణను ఎమ్మెల్యే ఆదేశించారు.వట్టి వాగులోకి నీరు తెచ్చి రైతుల ఇబ్బందులను తొలగించడం కోసమే ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నాం రెండున్నర గంటల వరకు డీబీఎం 48 ఎస్సారెస్పీ కాలువను ఎమ్మెల్యే పరిశీలించారు. అదేవిధంగా నెల్లికుదురు మండలం కు ఎస్సారెస్పీ నీళ్లు వెళ్లే గొట్లకొండ వద్ద 10 ఆర్ కాల్వను ఎమ్మెల్యే పరిశీలించి గతంలో కురిసిన భారీ వర్షాల వల్ల గుట్టల నుండి వచ్చిన వరదతో మట్టి వచ్చి ఎస్సారెస్పీ కాలువలో పేరుకపోవడం వలన నీళ్లు దిగువకు రాకుండా ఉన్నటువంటి పరిస్థితిని గమనించి 500 మీటర్ల మేర మట్టిని తీస్తేనే నెల్లికుదురు మండలానికి నీళ్లు వచ్చే పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే మురళి నాయక్ తన సొంత ఖర్చులతో ఎస్సారెస్పీ కాలువలోని మట్టిని తీయించి నీళ్లు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి మహ బూబాబాద్ నియోజక వర్గానికి ఎస్సారెస్పీ జలాలను ఎక్కువగా తీసుకవచ్చి రైతుల పంటలు ఎండిపోకుండా చూసుకునే బాధ్యతను తీసుకుంటానని,అదే విధంగా ఏప్రిల్ లో ఎస్సారెస్పీ జలాలను మరొకమారు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపే విధంగా చర్యలు తీసుకొని రానున్న వేసవి కాలంలో తాగు నీటికి, పశుపక్ష్యాదులకు ఇబ్బంది లేకుండా చూస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ తెలిపారు.ఈ కార్య క్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీరా సురేష్ నాయక్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు, రవాణా శాఖ అథారిటీ సభ్యులు రావుల మురళి,మాజీ జడ్పీటిసి బండారు వెంకన్న, సీనియర్ నాయకులు బండారు దయాకర్, మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, కాసం లక్ష్మారెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షుడు బాలాజీ నాయక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్, అజ్మీర రమేష్ ,మిట్ట గడుపుల యాకూబ్, జాటోత్ రమేష్,ఎర్రం శెట్టి అశోక్ పాల్గొన్నారు.

## మోదీ నాయకత్వంపైనే ప్రజల నమ్మకం

### బిజెపి నాయకులు పైడిపల్లి పృథ్వీరాజ్



భీమదేవరపల్లి, ఫిబ్రవరి 09(మేజర్ న్యూస్ సూర్య):ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం, దేశ ప్రజలు మోదీ నాయకత్వాన్ని బలపరుస్తున్నారన్న దానికి నిదర్శనమని బిజెపి నాయకులు పైడిపల్లి పృథ్వీరాజ్ అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం ఖాయమని ఆయన అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రోజు రోజుకు భారతీయ జనతా పార్టీని దేశవ్యాప్తంగా ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. గతంలో ఆప్ పార్టీ తప్పుడు హామీలతో, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడంతో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా, స్వచ్ఛమైన సుపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోదీని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో బీ ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఎలా గద్దెదించారో, ప్రస్తుతం ఢిల్లీ ఎన్నికల్లో కూడా ప్రజలు అలాంటి తీర్పే ఇచ్చారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో కూడా బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాబోయేది రామ రాజ్యమే అని ఆయన అన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ జెడ్పిటిసి

### పాడి కల్పన దేవి ప్రతాప్ రెడ్డి



నడి కూడ ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్:నడి కూడ మండలం నర్సక్కపల్లె గ్రామ వాస్తవ్యులు కొడపాక లక్ష్మీ కిరణ్ దంపతుల కుమార్తె కీర్తన నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి పాడి కల్పనదేవి ప్రతాప్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. వారి వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజయ్య తెలంగాణ మాదిగ జర్న లిస్టుల ఫోరం ప్రధాన కార్యదర్శి కోడెపాక భాస్కర్ .కాంగ్రెస్ నాయకులు కొడపాక ఐలయ్య. కొమ్ముల చిరంజీవి. కోడెపాక భాస్కర్ . ఇనుగాల రవీందర్ .కొడపాక మాజీ వార్డ్ నెంబర్ జాను. స్వామి రవీందర్ మోహన్ బాబు విజేందర్ జన్ను సనత్ వంశీధర్ బండారి తిరుపతి కంటాత్మకు రాజు తదితరులు పాల్గొన్నారు. .

## మాజీ ఎమ్మెల్యే అరూరి కుటుంబాన్ని పరామర్శించిన

### రాజనాల,వేముల నాగరాజు





వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి9 మేజర్ న్యూస్(సూర్య)వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ తల్లి వెంకటమ్మ ఇటీవల మరణించడంతో వారి నివాసానికి కెళ్ళి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు. అనంతరం వారి కుటుంబాన్ని ఓదార్చారు.ఈ కార్యక్రమంలో పలువురు వారితో కలిసి పాల్గొన్నారు.

# కౌకొండ గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం





### 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు మందుల పంపిణీ



నడి కూడ ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్:నడికూడ మండల కౌకొండ గ్రామ వాస్తవ్యులు గుండె వైద్య నిపుణులు డాక్టర్ చంద్రమోహన్ .కార్డియాలజిస్ట్, డాక్టర్ మౌనిక .ఫిజియాలజీ.దంపతుల ఆధ్వర్యంలో గ్రామంలో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం. జరిగింది. వారి నేతృత్యంలో హైదరాబాద్ మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వివిధ విభాగాల వైద్య బృందం చే హనుమకొండ జిల్లా డి ఎం హెచ్ ఓ మరియు రాయపర్తి పిహెచ్సి వారి సహకారంతో కౌకొండ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఉచిత మెగావైద్య శిబిరాన్ని కౌకొండ గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు 300 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంకు హైదరాబాదు నుండి, క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ నికిత, స్త్రీల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ దివ్య, ఆర్థోపెడిక్ డాక్టర్ వినీత్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కళ్యాణి, అలాగే కంటి డాక్టర్ మహేష్, డెంటల్ డాక్టర్లు విగ్నేష్, డాక్టర్ తేజస్వి, మొదలగు సుదీర్ఘ అనుభవం ఉన్న హైదరాబాద్ డాక్టర్స్ తో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ఉచితంగా గుండెకు సంబంధించిన ఈసీజీ అలాగే 2డిఈకో, కంటి పరీక్షలు, డెంటల్ పరీక్షలు, క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు, షుగర్ టెస్ట్ లు చేశారు. ఈ క్యాంపు నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న డాక్టర్ చంద్రమోహన్ డాక్టర్ మౌనిక దంపతులకు కౌకొండ గ్రామ ప్రజలందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే గుండెపోటుతో అకాల మరణం చెందుతున్నారని, అలాగే ఈ మధ్యకాలంలో క్యాన్సర్ మహమ్మారితో చివరి స్టేజి వరకు తెలియకుండా అనేకమంది అనారోగ్య బారిన పడి చనిపోతున్నారని నా పుట్టిన ఊరికి ఎంతో కొంత రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో ప్రతి సంవత్సరం హెల్త్ క్యాంపు పెట్టిస్తానని అన్నారు. నా పుట్టిన గ్రామంలో ఒక్క ప్రాణాన్ని కాపాడిన నాకు మనశ్శాంతి దొరుకుతుందని కొద్ది రోజుల క్రితమే మా సొంత వదినమ్మ క్యాన్సర్ బారిన పడి మృతి చెందారని, ఎంతోమంది గుండెపోటుతో మృతి చెందారని కన్నీల్లు పెట్టుకున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం హెల్త్ క్యాంపు పెట్టామని ఈ మధ్యలో కోవిడ్ కారణంగా మళ్లీ పెట్టలేకపోయానని ఇకముందు నా వంతు సహాయంగా గ్రామానికి హెల్త్ క్యాంపులు పెట్టిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ డిటీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి విద్యాసాగర్, మాజీ సర్పంచ్ మేకల రమేష్, జిల్లా పరిషత్ విద్యా కమిటీ చైర్మన్ గోల్కొండ అరుణ, ప్రైమరీ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ సుకన్య, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల రవి, కారోబార్ శంకర్, ఏఎన్ఎం లు సులోచన, సునీత, ఇందిర, హెల్త్ సూపర్వైజర్ సాంబయ్య, హెల్త్ అసిస్టెంట్లు వేణుగోపాల్, శ్రీనివాస్, శర్మ, ఆశ వర్కర్లు లలిత, లీల, రజిత, లలిత, స్వప్న, అలాగే కార్యక్రమానికి సహకరించిన ఉప సర్పంచ్ ముక్కెర సురేష్, పాలడుగుల రవి, మేకల చిరంజీవి, ముక్కెర సురేష్, మేకల రఘుపతి, పూరెళ్ల భాస్కర్ గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత సమస్యలపై పోరాటం చేయాలి




### మారుపాక అనిల్

### కుమార్,మేకల రవి

### భారత రాజ్యాంగం పై మనువాదుల కుట్రను తిప్పి కొట్టాలి

వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి9 మేజర్ న్యూస్(సూర్య)దళిత హక్కుల పోరాట సమితి వరంగల్ జిల్లా సమావేశం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా పార్టీ కార్యాలయంలో శివనగర్ తమ్మెర భవన్ లో జిల్లా అధ్యక్షులు సంఘీ ఎలేందర్ అధ్యక్షత జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిలు గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్,సీపీఐ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి.ఈ సందర్భంగా మాట్లాడుతు ఈదేశం లో దళితులు బాగుపడాలంటే చదువే పరిష్కారం అని అంటూ ఎస్సి వర్గీకరణ అంశం లో ఈ దేశంలోనే మొట్ట మొదటి సారిగా తెలంగాణ రాష్ట ముఖ్య మంత్రి వర్యులు రేవంత్ రెడ్డి స్పందించి ఎబిసి లుగా విభజించి దళితులకు సమాన రిజర్వేషన్ ఫలాలు జనాభా లెక్కల ప్రకారము రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.అలాగే జస్టిస్ డాక్టర్ షేమిమ్ అక్తర్ నివేదికను బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రానున్న రోజులలో రాజ్యాంగం ను రద్దు చేయాలని మనువాదులు కుట్ర పన్నుతున్నారని దానిలోని భాగంగానే మొన్న ఎస్సి/ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో సుప్రంకోర్టు తీర్పు దళితులను బహిరంగ దూషిస్తేనే ఎస్సి/ ఎస్టీ అట్రాసిటీ కేసు వర్తించును అని తీర్పు చెప్పింది.మన రాజ్యాంగం ప్రమాదంలో ఉందని రాజ్యాంగంను కాపాడు కోవడంలో దళిత హక్కుల పోరాట సమితి ముందు వరుసలో ఉండాలని దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిత్య పోరాటాలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను రవి,జిల్లా నాయకులు తాళ్లపల్లి జాన్ పాల్,ఖిలా వరంగల్ మండల్ అధ్యక్షులు జన్ను రాజు, వరంగల్ మండల కార్యదర్శి జన్ను శంకర్,గీసుకొండ మండల అధ్యక్షులు సిలివేరి రాజేష్,మంద నవీన్ ఠాకూర్ ,సునీత మేకల కుమారస్వామి కోటి తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో పాల్గొన్న గంట రవికుమార్






వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి9 మేజర్ న్యూస్(సూర్య)నల్గొండ లో భారతీయ జనతా పార్టీ ఉమ్మడి వరంగల్ -నల్గొండ - ఖమ్మం జిల్లాల ఉపాధ్యాయుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల కార్యశాల కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎన్నికల కన్వీనర్ లతో వరంగల్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు గంట రవికుమార్ పాల్గొన్నారు.ఈ కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర హెూం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంఘటన మంత్రి) చంద్రశేఖర్ జీ లు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి పార్టీ పని తీరు ను క్లుప్తంగా వివరించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ గతో కలిసి జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ బైరి మురళీకృష్ణ,తూర్పు నియోజకవర్గ కన్వీనర్లు కూచన క్రాంతి కుమార్, మిట్టపల్లి కపిల్,వర్ధన్నపేట నియోజకవర్గం కన్వీనర్లు కుడికాల శ్రీధర్,కన్నయ్య, నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్లు గుడిపూడి రాధాకృష్ణ లు పాల్గొన్నారు

## ఆదివాసీల,గోండు ల ఆరాధ్య దైవం కొమురం భీమ్ కొమురం భీమ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



నర్సంపేట ఫిబ్రవరి 9,మేజర్ న్యూస్(సూర్య ):నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామం లో ఆదివాసీ ల ఆరాధ్య దైవం కొమురం భీమ్ విగ్రహాన్ని నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు ఈ సందర్భంగా శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు మాట్లడుతూ పూర్వం ఆదివాసులు గ్రామాలకు దూరంగా అటవీ ప్రాంతం లో గుడారలలో లలో నివాసం ఉంటూ అడవిలో దొరికే పండ్లు ఫలాలు తింటూ జీవనం గడిపేవాళ్ళని అమరుడు కొమురం భీమ్ నాటి సమాజంతో పోరాడి జల్ జంగిల్ జమీన్ అనే నినాదం తో ఆదివాసీ గొండుల్లో చైతన్యం తీసుకొచ్చి తమ హక్కులకై పోరాడాడు అని కొనియాడారు. నియోజకవ్గంలోని అర్హులైన ఆదివాసీ గోండు లందరికీ ఇదిరమ్మ ఇండ్లతో పాటు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తాము అని అన్నారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,ఆదివాసీ గోండు నాయకులు తదిపరులు పాల్గొన్నారు....

# తెలంగాణ భవన్‌లో బీసీ నాయకుల సమావేశం

### బీసీ రిజర్వేషన్లు, కుల గణనపై చర్చ

హనుమకొండ ప్రతినిధి ఫిబ్రవరి 9 మేజర్ న్యూస్ సూర్య:బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో బీసీ నాయకుల సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడుతల సారంగపాణి, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, నార్లగిరి రమేష్, విద్యార్థి విభాగం నాయకులు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో బీసీల రిజర్వేషన్లు, కుల గణన, తాజా రాజకీయ పరిణామాలపై ప్రముఖంగా చర్చించారు. బీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యత ఇచ్చే విధంగా ప్రభుత్వ చర్యలు ఉండాలనే అంశంపై నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో బీసీ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి



అవసరమైన కార్యాచరణపై కూడా చర్చలు జరిగినట్లు సమాచారం.తెలంగాణ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. బీసీల హక్కులను కాపాడేందుకు, వారికి మరింత అవకాశాలు కల్పించేందుకు బీఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందని సమావేశంలో నేతలు అభిప్రాయపడ్డారు.

# భారతీయ జనతా పార్టీ లో చేరికలు



నర్సంపేట, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ (సూర్య): భారతీయ జనతా పార్టీ దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ నినాదంతో పనిచేస్తున్న మోదీ పాలనకు ఆకర్షితులై వివిధ పార్టీలనుండి ఆదివారం రోజున మ వరంగల్ జిల్లా ప్రధానకార్యదర్శి డా ఎంగోగుల రాణా ప్రతాప్ రెడ్డి దేశాయిపల్లి గ్రామానికి చెందిన తుత్తురు విష్ణు, బుట్టి రాజు, పాశం రాజేందర్, తుత్తురు శ్రీకాంత్, తుత్తురు రాజు, తుత్తురు ప్రవీణ్,బుసారి నరేష్, పాశం శ్రీకాంత్ లను భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ దేశ ప్రధాని యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ యువభారత్ గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు అని అన్నారు.

రానున్న రోజుల్లో అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంతో పని చేస్తున్న నరేంద్ర మోడీ వెంట యువత నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటాపురం 21వ, 22 వ బూత్ ల అధ్యక్షులు పొగాకు విగ్నేష్ గారు, పొగాకు దేవేందర్ , మహ్మదాపురం ముదిరాజ్ సంఘ డైరెక్టర్ తాడబోయిన రాజయ్య , కోటగిరి రాజ్ కుమార్ , పొగాకు రాజేంద్రప్రసాద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో చెక్ డ్యామ్..!



### కట్టను తొలగించి.. ఆపై ఆక్రమణ
### చర్యలు తీసుకోవాలంటున్న రైతులు
### ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టాలి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 09(మేజర్ న్యూస్ సూర్య):వర్షాకాలంలో నీటి నిల్వ కోసం నిర్మించిన చెక్ డ్యామ్ ను ఓ వ్యక్తి ధ్వంసం చేసి ఆక్రమించాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి తండా శివారులో భూగర్భ జలాలను మెరుగుపరిచేందుకు చెక్ డ్యామ్ నిర్మించారు. చెక్ డ్యామ్ కట్ట మీదుగా రైతులు, వ్యవసాయ కూలీలు పొలాలకు వెళ్లేవారు. దానిని తొలగించి కొత్తపల్లి తండాకు చెందిన ఓ వ్యక్తి పూర్తిగా ఆక్రమించుకున్నాడు. చెక్ డ్యామ్ లో నీళ్లు లేకుండా చేసి, దానిని కబ్జా చేశాడు. చెక్ డ్యామ్ తొలగించడంతో అటుగా వెళ్లే రైతులు, కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. చెక్ డ్యామ్ ద్వారా నీటి స్టోరేజ్ , వ్యవసాయ బావుల్లో భూగర్భ జలాలు పెరగడంతో పాటు, వ్యవసాయ పొలాలకు నీరు అందేది. దానిని తొలగించడంతో వర్షాకాలంలో గుట్టల నుండి ప్రవహించే నీటితో రైతులకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీనిపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులకు కోరుతున్నారు.

## మాజీ సర్పంచ్ మృతి ఎమ్మెల్యే నివాళులు



కురవి పిబ్రవరి 9 ,మేజర్ న్యూస్ (సూర్య ):నల్లెల్ల మాజీసర్పంచ్ వై సుధాకర్ రెడ్డి శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్ వారి చిత్రపటం ఎదుట నివాళులు అర్పించి, కుటుంబసభ్యులను పరామర్శించారు. కార్యక్రమం లో కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ సుధాకర్ నాయక్, గార్లపాటి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్ కు మాతృ వియోగం. పరామర్శించిన ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్.



కురవి పిబ్రవరి 09,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్ మాతృమూర్తి లక్ష్మి ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ విప్, సత్యవతి రాథోడ్ ఆదివారం వారి స్వగ్రామం కాకులబోడుతండ (నేరడ) లో లక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బోడ శ్రీను నాయక్,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,సురేష్ , వీరన్న,బొమ్మకంటి వెంకట్ గౌడ్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**-జెండా ఎగురవేసున అధ్యక్షుడు రాగిరి చంద్రశేఖర్**

దంతాలపల్లి,ఫిబ్రవరి 9 (సూర్య న్యూస్): దంతాలపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం దంతాలపల్లి మండల పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో పి ఆర్ టి యు ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల శాఖ అధ్యక్షుడు రాగిరి చంద్రశేఖర్ సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొన్న అనేక సమస్యలను సంఘం పరిష్కరించిందని,భవిష్యత్తులో కూడా సమస్యల పరిష్కారానికి సంఘం ముందుంటుందని తెలిపారు. రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో పిఆర్టియు అధికారక అభ్యర్థి రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంఘ సీనియర్ సభ్యులు చీకటి వెంకన్నని



కాంసాని అంతి రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల శాఖ అసోసియేటివ్ అధ్యక్షులు మధుకర్ రెడ్డి,జిల్లా బాధ్యులు గుండగాని కృష్ణ,సీనియర్ సభ్యులు శంకరయ్య,గొడిశాల రాము,మండల శాఖ సొసైటీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,మురళి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యోగ శిక్షణ కార్యక్రమం




కురవి పిబ్రవరి 09,మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబాబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఆవరణలో ఆదివారం సంకల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యోగ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. శ్రీరామ ట్రస్ట్ అధినేత డాక్టర్ మాధవి విద్యార్థులకు రెండు రోజులపాటు నిర్వహిస్తున్న యోగ శిక్షణ కార్యక్రమం లో విద్యార్థులకు యోగ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి యోగ చేయడం ఎంతో అవసరమని యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసం మంచి ఆరోగ్యం చేకూరుతుందని వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు వీలు కల్పించుకొని ప్రతిరోజు యోగా చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సంకల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ సంతోష్ సోను ,పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరూరి కుటుంబాన్ని పరామర్శించిన నగర మేయర్




వరంగల్ ప్రతినిధి ఫిబ్రవరి9 మేజర్ న్యూస్ (సూర్య) వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనస భ్యులు అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ ఇటీవల మరణించగా ఆదివారం వారి కుటుంబాన్ని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణి పరామర్శిం చారు. వారి కుటుం బానికి ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో పలువురు బిఅర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.